అమ్మవారి ముక్కుపుడక వేలం @ రూ.8.10 లక్షలు

వేలంపాటలో దక్కించుకున్న ముక్కుపుడకను సురేశ్‌కు అందజేస్తున్న ఉత్సవ కమిటీ

అమ్రాబాద్, అక్టోబర్ 14 : పదర మండల కేంద్రంలో నిర్వహించిన వేలంపాటలో అమ్మవారి ముక్కుపుడక రికార్డు సృష్టించింది. అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో దుర్గామాత నిమజ్జన కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా తొమ్మిదిరోజులు పూజలందుకున్న అమ్మవారి ముక్కుపుడక, చీరలు, కలశంను కమిటీ నిర్వాహకులు వేలంపాట నిర్వహించారు. పదరలో పలువురు భక్తులు పోటాపోటీగా వేలంపాటలో పాల్గొనగా సురేష్ రూ.8లక్షల10వేలకు అమ్మవారి ముక్కుపుడకను దక్కించుకున్నారు. అదేవిధంగా అమ్మవారి చీరలవేలం ద్వారా రూ.5లక్షల53వేలను ఆదాయం మొత్తం కలిపి రూ.13లక్షల63వేలు వచ్చినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. దుర్గామాత ఉత్సవాలకు భారీ ఆదాయం రావడంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఏఈపై చర్యలు తీసుకోవాలి

వినతి పత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : కరెంట్ బిల్లుకు సంబంధించి ఓ మహిళ కులం పేరుతో అవమానించేలా మాట్లాడిన నాగర్‌కర్నూల్ ఏఈపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, అసెంబ్లీ ఇన్‌చార్జి కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలపై అమానుషంగా మాట్లాడటం బాధ్యతాయుత ప్రభుత్వ అధికారికి తగదన్నారు. ఆంధ్రా ఉద్యోగులను వెనక్కి పంపించాలని, దళిత మహిళను అవమానకరంగా మాట్లాడిన ఏఈని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పృథ్వీరాజ్, కల్యాణ్, నాగేశ్, బాలనాగులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులపై భారం మోపిన ప్రభుత్వం

వంగూరు, అక్టోబర్ 14 : దసరా పండుగకు గ్రామాలకు వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులో రేట్లు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం నడ్డివిరిచిందని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాపాలన అంటూ గొప్ప చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడ మేనని ఆయన ప్రశ్నించారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాక ఇబ్బందులో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వకుండా వారిని తీవ్రంగా నష్టాలోకి నెట్టిందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఏడాదికి రెండుదఫాలు ఇస్తూ వారు పెట్టుబడి కోసం అప్పులపాలు కాకుండా చూసుకుంటే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అప్పులఊబిలోకి నెట్టిందన్నారు. పదినెలలు గడుస్తున్న వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తుందన్నారు.

అటవీకార్యాలయానికి బొలెరో వాహనం విరాళం

వాహన తాళాలను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

అమ్రాబాద్, అక్టోబర్ 14 : అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిరక్షణ సహకార కార్యకలాపాలలో భాగంగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ప్రతినిధులు ఏటీఆర్ శివాని డోగ్రాకు మహీంద్రా బొలెరో క్యాంపర్ వాహనాన్ని సోమవారం విరాళంగా అందజేశారు. మండలంలోని మన్ననూర్ అటవీశాఖ కార్యాలయంలో సంస్థ ప్రతినిధులకు అటవీశాఖసిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ వాహనాలు వేటను నియంత్రించే కార్యకలాపాలు, వన్యప్రాణుల పర్యవేక్షణకు సహాయపడతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధి అనిల్‌కుమార్, ఏపూర్ ట్రస్టీ ఏలూ హింగ్ మేరు, డీఎఫ్‌వో రోహిత్‌గోపిడి, ఎన్జీవో రమేశ్, శ్రీనివాసులు, బాలు తదితరులు పాల్గొన్నారు.

మూడురోజుల జైలు శిక్ష...

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 14 : డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి కావ్య మూడురోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మాధవ రెడ్డి సోమవారం తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా మిడ్జిల్ మండలానికి చెందిన మల్లే ష్‌నాయక్ డ్రంకెన్‌డ్రైవ్ దొరకగా అతడిపై కేసునమోదు చేసి సోమవారం కోర్టులో హాజరుపర్చారు. అతడికి న్యాయమూర్తి రూ.500 జరిమానాతో పాటు మూడు రోజులజైలు శిక్ష విధించినట్లు ఎస్సై వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **NARSIMHA P** resident of H.No 4-18, Village Thimmannapally, Mandal Urukonda, District Nagarkurnool, Telangana-509357, have changed my daughter name from **PATHARLA JESSICA** to **PATHARLA JESMITHA** vide Affidavit dated 14/10/2024 before Advocate & Notary J.Shankaraiah, Kalwakurthy, Telangana.
NT-MBNR

CHANGE OF NAME

★ Passport No.**G2998456**, **PRAVEEN KUMAR** (old name), **PRAVEEN SHETTY** (New Name), R/o Flat No.8 Block A, Vandana Apartment , Laxmi Nagar, Mahabubnagar.
NT-MBNR

WANTED

★**B.Sc. Computer Freshers 2022,** 2023, 2024 Batch Male Candidates కావలెను. జీతము 17,200+ అలవెన్సులు కలవు. కాంటాక్ట్ నెం: 9848169290.
NT-336728

CHANGE OF NAME

I, **MOHAMMED ABDUL SATTAR** S/o **MOHAMMED ABDUL WAHAB**, R/o H.No.4-2-16/7/B, Ramaiah Bowli, Mahabubnagar Town & Dist., my old name is **ABDUL SATTAR** S/o **ABDUL WAHAB** I have changed my name as **MOHAMMED ABDUL SATTAR** S/o **MOHAMMED ABDUL WAHAB.**

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఉడిగి వరలక్ష్మి భర్త ఉడిగి శంకరన్న గౌడ్, వయస్సు : 46 సం॥లు, వృత్తి : జజినెస్, ఇం.నెం. 4-43, తనగల గ్రామం, వడ్డెపల్లి మండలం, జోగులాంబగద్వాల జిల్లా. నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.2606/2019, తేది: 04-09-2024 రోజున నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్‌ను నా యొక్క బైక్‌లో పెట్టుకొని తనగల నుండి శాంతినగర్‌కి బండిలో పెట్టుకొని బయలుదేరాను. శాంతినగర్ బ్యాంక్ వచ్చిన తరువాత చూసుకుంటే నా యొక్క లింక్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది. అట్టి డాక్యుమెంట్ కొరకు చాలా సేపు వెతికినాను కాని దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.
9912524425

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ సీతారామారావు

ఫిర్యాదు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో దూరం నుంచి నమ్మకంతో వస్తున్నారని, ఆ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసు కొని సమస్యలను తీర్చుకోవాలన్నారు. పథకాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలనికోరారు. సోమవారం ధరణి సమస్యలపై 20 ఫిర్యాదులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 13, వ్యవసాయశాఖకు సంబంధించి 3, విద్యాశాఖకు సంబంధించి 2 ఫిర్యాదుల చొప్పున మొత్తం 43 ఫిర్యాదులు ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చాయన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు నూతన ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపు

- **డీఈవో గోవిందరాజు**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : ఇటీవల డీఎస్సీ ద్వారా ఎంపికై సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు సోమవారం డీఈవో గోవిందరాజులు ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం 9గంటలకు నూతన ఉపాధ్యాయులు తమ ఒరిజినల్‌ఆర్డర్ కాపీని, సర్టిఫికెట్లను తీసుకువచ్చి చూపించాలన్నారు. జిల్లాలో 210మంది ఉపాధ్యాయ ఖాళీల స్థానంలో కొత్త ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఖాళీలు, విద్యార్థుల సంఖ్య ప్రామాణికంగా భర్తీప్రక్రియ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 129మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు, 13మంది భాషా పండితులు, 66మంది వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయుల ఖాళీలను జిల్లా సెలెక్షన్ కమిటీ చైర్మన్ కలెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయిస్తారనన్నారు. ఉపాధ్యాయులంతా సకాలంలో కలెక్టరేట్‌కు రావాలని ఆయన కోరారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

- **ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : వ్యవసాయానికి ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తూడుకుర్తిలో పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయసేవా పథకం కార్యక్రమం చేపట్టగా ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయం, రైతులవల్లే మనమందరం కడుపునిండా అన్నం తింటున్నామన్నారు. విద్యార్థులు రైతులకు వ్యవసాయంపై నేర్చుకుంటూ, నేర్పించేలా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీన్ పుష్పవతి, ఏడీఆర్ మల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వాసు, ఏవో రాజు పాల్గొన్నారు.

పాలెం వ్యవసాయ విద్యార్థులతో ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి

పట్టణ అభివృద్ధికి కృషి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : జిల్లా కేంద్ర వైశ్య నాగర్‌కర్నూల్ పట్టణాభివృద్ధికి, సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బిల్లులు రాక పట్టణంలోని రోడ్ల పనులను కాంట్రాక్టర్లు పెండింగ్‌లో పెట్టారని, ఆ రోడ్లన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించామని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే, కౌన్సిలర్లకు సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీంద్ర, శ్రీను, నిజాముద్దీన్, బచ్చన్నయాదవ్, పద్మమ్మ, శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

అచ్చంపేట తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి పూజలు చేస్తున్న మహిళలు

కల్వకుర్తి, అక్టోబర్ 14 : మండలంలోని పంజుగులలో సోమవారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను తయారు చేసి పూజలు చేశారు. తంగెడు, చామంతి, గునుగు, ముత్యం పూతతో రంగుల అద్దుతూ బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా ఆటలు ఆడుతూ బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణేశ్, క్రాంతికుమార్, శ్రీనివాసులు, యోగేశ్, దయాకర్, దశరథం, రాజు, వినయ్, సుబ్బు, కన్న, జశ్వంత్, రాఘవేందర్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, అక్టోబర్ 14 : మండలంలోని పాలెం గ్రామంలో అలి మేమంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫ్రెండ్స్‌యువజన సంఘం, శారద మాతృమండల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి సోమవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఆలయం నుంచి గ్రామవీధుల గూండా చెరువు వద్ద వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు, బొడ్డెమ్మలు, డప్పు వాయిద్యాలు, పటాకుల మోతల మధ్య ఊరేగింపు కొనసాగింది. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రమోద్, ఆనంద్‌సింగ్, ఈశ్వర్‌సింగ్, అభిలాష్, వినయ్, వెంకటేశ్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, అక్టోబర్ 14 : మండల కేంద్రంతో పాటు కుప్పగండ్ల, చెదురుపల్లి, బైరాపూర్, పెద్దాపూర్ తదితర గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రులు నిత్యపూజలు అందుకున్న అమ్మవారిని గ్రామాల్లో కోలాటాలు, నృత్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమీపచెరువు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

ఘనంగా నిమజ్జనం

బల్మూరు, అక్టోబర్ 14 : నవరాత్రి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాలను సోమవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. అంతకుముందు అమ్మవారి మండపాలవద్ద చీరలను వేలంపాట నిర్వహించారు. తుమ్మెన్‌పేటలో భ్రమరాంబిక కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిచీరల వేలంపాటలో రూ.1,74,086 వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

లింగాలలో..

లింగాల, అక్టోబర్ 14 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు మండపంలో కొలువుదీరిన దుర్గామాత శోభా యాత్ర వైభవంగా సోమవారం నిర్వహించారు. 11రోజుల పాటు వివిధ రూపాలలో అలంకరించిన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం గ్రామ సమీపంలోని నిమజ్జనం చేశారు.

అచ్చంపేటలో

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 14: అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో గౌరమ్మను పూజించి భ్రమరాంబ ఆలయం ముందు బతుకమ్మ ఆటపాటలతో కనువిందు చేశారు. అధేవిధంగా పాత బజార్ చౌరస్తాలో బతుకమ్మ ఆడిపాడి కోనేరులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పోకలశ్రీధర్, కమిటీసభ్యులు, ఆలయ మహిళా కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పాలెం శోభాయాత్రలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కేఎల్ఐ కాల్వలో పడి యువకుడి మృతి

బిజినేపల్లి, అక్టోబర్ 14 : ప్రమాదవశాత్తుకేఎల్ఐ కాల్వలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని మంగనూరులో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. వడ్డెమానుకు చెందిన రాము (28) ఆదివారం మోటర్ బైక్‌పై గొరారం వెళ్తుండగా, మార్గమధ్యలో మంగనూరు శివారులో అదుపుతప్పి కేఎల్ఐ కాల్వలో పడిపోయాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, ప్రత్యేక బృందాలతో గాలించి మృతదేహాన్ని సోమవారం ఉదయం వెలికితీశారు. మృతుడికి భార్య లక్ష్మితోపాటు, ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు. కుటుంబస భ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 14 : ట్రాక్టర్‌కు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని గొరిట గ్రామానికి చెందిన ఎల్లాస్వామి బిజినేపల్లికి మోటర్‌సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తున్నాడు. గుమ్మకొండ సమీపంలోని పాలమూరు-రంగారెడ్డి ప్రధానకాల్వ వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీ కొనడంతో తలకు, కాలి, చేతులకు బలమైన గాయాలైనట్లు తెలిపారు. వెంటనే స్థానికులు వ్యక్తిని జడ్చర్ల దవాఖానకు తరలించినట్లు తెలిపారు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బల్మూరు, అక్టోబర్ 14 : మండలంలోని గోదల్ సమీపంలో వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఇసుక ట్రాక్టర్‌ను పట్టు కొని డ్రైవర్ వినోద్‌పై సోమవారం కేసున మోదుచేశామని ఎస్సై గురుస్వామి తెలిపారు. అక్రమంగా ఇసుకవ్యాపారం చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆదమరిస్తే .. ప్రమాదమే!

కోతకు గురైన మారేపల్లి రోడ్డు

తిమ్మాజిపేట, అక్టోబర్ 14 : మండలంలోని ఎదిరేపల్లి-మారేపల్లి గ్రామాల మధ్య రోడ్డు కోసుకుపోయి నెలలు దాటినా అధికారులు మరమ్మతులు చేయడంలేదని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బీటీరోడ్డు ఒక చోట దాదాపు రెండు అడుగుల మేర కొట్టుకుపోవడంతో ప్రమాదకరంగా మారింది. రాత్రిసమయంలో మరింత ఇబ్బందిగా మారిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ రోడ్డుపై తాడూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వాహనదారులు, నేర్కళుల్లి, మారేపల్లి గ్రామస్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజూ బస్సులు, కార్లు, ట్రాక్టర్లు ఇతర వాహనాలు తిరుగుతుండటంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చారకొండ ఎస్సై వెంకట్‌రెడ్డి

అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి

చారకొండ, అక్టోబర్ 14 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ తదితర వివరాలు అడిగితే చెప్పొద్దన్నారు. రుణయాప్ ద్వారా ఎలాంటి లోన్‌లు తీసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ నాగయ్య, తిరుమలయ్య, కానిస్టేబుల్ ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అమ్రాబాద్, అక్టోబర్ 14 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని వంగురోనిపల్లిలో దసరా సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమతులను సోమవారం ఎమ్మెల్యే అందజేశారు. శరన్నవరాత్రులలో భాగంగా పది రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో భాగంగా చివరిరోజు గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు నగదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో యువకులు నల్లమల నుంచి గ్రామస్థాయితో పాటు రాష్ట్రస్థాయికి వివిధ టోర్నమెంట్లలో పాల్గొని నల్లమలకు కీర్తిప్రతిష్టలు అందించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 14 : కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన రామస్వామిగౌడ్ కుటుంబాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. రామస్వామిగౌడ్ భార్య జంగమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కౌన్సిలర్ సైదులుగౌడ్, మోహన్‌గౌడ్, వెంకటేశ్, మల్లేశ్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పశువులకు గాలికుంటు టీకాలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 14 : మండలంలో మంగళవారం నుంచి పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను వేస్తున్నట్లు పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 26 గ్రామాలు, ఆయా తండాలలో నవంబర్13 వరకు ప్రతి పశువుకు టీకాను వేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మూడు టీంలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు తమ గ్రామాల్లో సిబ్బంది వచ్చిన తేదీల్లో తమ పశువులకు టీకాలను వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

ఊర్కొండ, అక్టోబర్ 14 : గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో క్రిష్ణయ్య అన్నారు. మండలంలోని ఊర్కొండపేటలో సోమవారం ఆయన పర్యటించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీలో మొక్కలను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో నర్సింహులు, కార్యదర్శి ఇబ్రహీం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అరుణాచలానికి ప్రత్యేక బస్సు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : పౌర్ణమి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రమైన ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేకంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 15వ తేదీన సాయంత్రం నాగర్‌కర్నూల్ నుంచి బయలుదేరి 17న సాయంత్రం అరుణాచలం నుంచి తిరిగి వస్తుందన్నారు. ఈ యాత్రకు పెద్దలకురూ.3,600, పిల్లలకు రూ.2,400చొప్పున టికెట్ రేట్లు ఉన్నాయన్నారు. యాత్రకు రావాలనుకునే ప్రజలు 9490411590, 2382827638నెంబర్‌లను సంప్రదించాలని ఆయన కోరారు.

17న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 14 : జిల్లా కేంద్రం రాంనగర్‌లో ఉన్న సీతారామస్వామి ఆలయంలో ఈనెల 17న ఉదయం 11గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వరదరాజన్ అయ్యంగార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భక్తుల పేరిట గోత్రనామాల సంకల్పం చెప్పడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా లస్కర్‌నాయక్

చారకొండ, అక్టోబర్ 14 : లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంల